క్లుప్తంగా

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

జే.పంగులూరు: క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో రాష్ట్రస్థాయి వాలీ బాల్ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు బాచిన కృష్ణచైతన్య యూత్ ఆధ్వర్యం లో ఈ నెల 15 నుంచి జరుగుతాయి. పోటీ లకు మొదటి బహుమతి రూ. 50 వేలు ఏపీ శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎ స్సార్ సీపీ ఇన్చార్జ్ బాచిన కృష్ణచైతన్య అంది స్తున్నారు. రెండో బహుమతి రూ. 25 వేలు పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లపూడి నాగేశ్వరరావు, మూడో బహుమతి రూ. 15 వేలు గ్రామ సర్పంచ్ ఎనికపాటి కళ్యాణి శ్రీనివాసరావు, నాలుగో బహుమతి రూ. 10 వేలు ఎంపీటీసీ నలమాల సింధూర అజిల్ కుమార్ అంది స్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 77308 77727, 63018 813743 నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు.

నేడు లోక్ అదాలత్

అద్దంకి రూరల్: స్థానిక కోర్టు భవనాల సముదా యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బాబూనాయక్ తెలిపారు. అన్ని సివిల్ కేసులు, క్రిమినల్, బ్యాంక్ చెక్ బౌన్సు, ఫ్యామి లీ, ప్రీ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకోదగిన కేసులన్ని రాజీ చేసుకోవచ్చన్నారు. అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని కోరారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

మార్టూరు: తుఫాను ప్రభావంతో వచ్చిన వర దలతో పంటలు నష్టపోయి గుండె ఆగి మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకో వాలని రైతు సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని తాటివారిపాలెం గ్రామానికి చెందిన గంగవరపు మస్తాన్‌రావు (60) గత మంగళవారం శనగ పొలం చూసి రావడానికి వెళ్లి వర్షపు నీటిలో మునిగిన 9 ఎక రాల కౌలు భూమిని చూసి తట్టుకోలేకపో యాడు. దీంతో అక్కడే గుండె ఆగి మృతిచెం దాడన్నారు. రైతు సంఘం నాయకులు శుక్ర వారం తహశీల్దారును కలసి వినతిపత్రం అం దించారు. కార్యక్రమంలో బత్తుల హనుమంత రావు, కృష్ణమూర్తి, సాంబయ్య, మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

11న 2 క్వింటాళ్ల అఖండ కర్పూర జ్యోతి

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో ఈనెల 11వ తేదీన అఖండ కర్పూర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జాతీయ రహదారి పక్కన గల దుర్గా మల్లేశ్వరీ దేవస్థానం 14వ వార్షికోత్సం, కార్తీక మాసం పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. దాతల సహకారంతో 200 కిలోల కర్పూరంతో అఖండ జ్యోతిని నిర్వహి స్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

వరద ప్రవాహానికి ప్రత్యేక చర్యలు


కాలువలు శుభ్రం చేయిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ

కారంచేడు: తుఫాను ప్రభావంతో మండలం లోని అనేక గ్రామాలు వరద నీటితో నిండిపో యాయని, వరద నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రత్యేక చర్యలు ప్రారంభి స్తున్నామని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రం కారంచేడు, స్వర్ణ, కుంకలమర్రు గ్రామాల పరి ధిలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులు పర్యవేక్షించారు. పంట కాల్వలు, వాగులు వద్ద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండే తూటు, గుర్ర పుడెక్క, పిచ్చి మొక్కలు, ముళ్ల కంపలు వంటి వాటిని తొలగించే పనులు చేయిస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ ప్రదీప్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.






సీఎం జగన్‌ను కలిసిన నాయకులు

చీరాల: తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను, బాధితులను పరామర్శించడానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జిల్లాలోని కర్లపాలెం మం డలానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్సీ పోతుల సునీత దం పతులు, శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు. తుఫాన్ ద్వారా నష్టపోయిన పంటలు, రోడ్లు, తదితరాలపై ఆదుకోవాలని సీఎంకు వినతి పత్రం అందించారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


వేటపాలెంలో సంక్షేమ క్యాలెండర్ ప్రదర్శిస్తున్న నాయకులు

వేటపాలెం: రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరో మారు సీఎంని చేసుకుందామాని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని పందిళ్లపల్లి-2 సచి వాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. 2024 ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న జగనన్నను తిరిగి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీకే చైర్మన్ పల్ల పోలు శ్రీనివాసరావు, దంతం హనుమంతరావు, సాదు రాఘవ, జమ్మి ప్రసాద్‌రెడ్డి, ఆవుల అశోక్, సజ్జా చందర, పిన్నిపోయిన శ్రీనివాసరావు, ఆతిన శ్రీనివాసరావు, షేక్ హౌలీ, నంగు ప్రభాకర్‌రెడ్డి, ఊటుకూరి నాగయ్య, రొండా శ్రీనివాసరెడ్డి, అరవ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో నేతాజీ పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకుందాం..

బల్లికురవ: అర్హులందరికీ కుల, మతాలు, పార్టీలకు అతీతంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగన్ మోహరెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. శుక్రవారం వేమవరం గ్రామంలో పార్టీ జెండా సచివాలయం వద్ద డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిం చారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యాక్రమంలో పేరయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలతోపాటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఉపాధ్యక్షులు ఐవీ సుబ్బా రెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు టి.నరేష్, ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోఆర్డీ సుమతి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

చీరాల: ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూ ర్తి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆదేశాలు మేరకు చీరాల మండలం కావూరివారిపాలెం సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీని వాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆసాది అం కాల రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ బుర్ల సాం బశివరావు, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, పేఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, మాజీ వైస్ ఎం పీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పాలిబోయిన పెద్ద అంకిరెడ్డి, బుర్ల మురళీకృష్ణ, పర్వతనేని శ్రీనివా సరావు, షేక్ మస్తాన్, గుంటూరు వెంకట సుబ్బా రావు, శీలం వేంకటేశ్వరమ్మ, పృథ్వీ ధనుంజయ, కోటి రవి, పిట్టు పోలయ్య, కావూరి యదలరెడ్డి, దరబడి సురేష్, భోగి రెడ్డి సుబ్బారెడ్డి, చప్పిడి రామ చంద్రరావు, దుడ్డు మార్క్, గవిని కోటేశ్వరరావు, దబ్బకూటి శ్రీనివాసరావు, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసార థులు, తదితరులు పాల్గొన్నారు.


వేమవరంలో డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న పేరయ్య


కావూరిపాలెంలో మాట్లాడుతున్న నాయకులు

ఓటర్ల అర్జీల విచారణ త్వరగా పూర్తిచేయాలి

- ఎన్నికల అధికారి, ఆర్డీవో సరోజిని


బీఎల్వోలకు సూచనలందిస్తున్న ఆర్వో, ఆర్డీవో సరోజిని, తహశీల్దార్

చీరాల టౌన్: చీరాల మున్సిపాలిటీ, రూరల్ గ్రామాల్లో ఓటర్ల జాబితా సవరణలు, పోలింగ్ కేం ద్రాల మార్పు, తదితర అన్నీ అర్జీలను ఐదు రోజుల్లో పూర్తి చేసి అర్హులకే ఓటు హక్కు కల్పిం చాలని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో పి.సరోజిని సూచించారు. శుక్రవారం తహశీ ల్దార్ కార్యాలయంలో చీరాల అర్బన్, రూరల్ గ్రామాల్లోని బూత్‌లెవల్ అధికారులు (బీఎల్వో లు)తో ఓటరు అర్జీల విచారణపై సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్వో మాట్లాడుతూ చీరాల మండలం, మున్సిపాలిటీ పరిధిలో ఓటరు క్లైమ్ అర్జీలు 1000 పెండింగ్‌లో ఉన్నాయని వీటన్నింటిని క్షేత్రస్థాయిలో అర్జీదారుని ఇంటిని సందర్శించి అర్జీల విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల విధులను బీఎల్వోలు సమర్థవంతంగా పనిచేసి నిర్ణీత సమయంలోగా అర్జీల విచారించాలన్నారు. నియోజకవర్గంలో ఓటు నమోదు, మార్పులు, మృతిచెందిన వారి ఓట్లు తొలగింపు, ఓటరు సర్వే బూత్ లెవల్ అధికా రులతో నిష్పక్షపాతంగానే చేయాలన్నారు. నియోజ కవర్గంలోని చీరాల రూరల్ మండలం, చీరాల మున్సిపాలిటీ, వేటపాలెం మండలాల్లో ఓటరు రివి జన్‌లో వచ్చిన అభ్యంతరాలను తమ దృష్టికి తీసు కురావాలన్నారు.

ఈ-రోల్‌లో వచ్చిన అర్జీల విచారణను త్వరగా చేయాలన్నారు. ఆర్డీవో వెంట చీరాల తహ శీల్దారు జీవిగుంట ప్రభాకరరావు, డిప్యూటీ తహశీ ల్దార్ సురేష్, ఆర్ఐలు అర్జున్, శేఖర్, రెవెన్యూ సిబ్బంది, బీఎల్వోలు ఉన్నారు.

త్వరితగతిన పంటనష్టం వివరాలు


చీరాల కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సునీత


దెబ్బతిన్న చప్టాను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే గరటయ్య, స్థానిక నాయకులు

వేటపాలెం: త్వరితగతిన పంటనష్టం వివరాలు తయారు చేయాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు తెలిపారు. రామన్న పేట రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ సలహా కమిటి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఆర్‌బీకే చైర్మన్ మాట్లాడుతూ మురుగు నీటి కాలవలో పేరుకు పోయిన గుర్ర పుడెక్క, పూడికతీత పనులు చేయించాలన్నారు. కొం త మేరకు రైతులు చేయించుకున్నారని తెలిపారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి, వేరు శనగ, మొక్కజొన్న, మినుము, పంటలు ఏ మేరకు దెబ్బతి న్నాయి అనే దానిపై ప్రాథమిక అంచనాలను వేశారని ఏడీఏ ఏడ్రాయిం తెలిపారు. పంటలు దెబ్బతిన్న రైతులు తిరిగి పంటలు సాగుచేసాగు చేసు కోవడా నికి విత్తనాలు అందించే విధంగా చర్యలు తీసుకుం టామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ పి వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు జీవీ రామారావు, శ్రీనివాసరావు, ఎస్ చంద్రశేఖర్, ఎన్ ప్రభాకర్‌రెడ్డి, టీ శ్రీనివాస రావు, పి సోమయ్య, ఏఓ ఐ కాశీవిశ్వనాథ్, వీఏఏలు ఎం శ్రీనివసరావు, అనురాధ పాల్గొన్నారు.

కారంచేడులో తగ్గుముఖం పడుతున్న వరద ప్రవాహం

కారంచేడు: మిచాంగ్ తుఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చిన వరదలు కారంచేడు మం డలంలోని అనేక గ్రామాలను చుట్టుముట్టాయి. దీం తో మండలంలోని కారంచేడు, స్వర్ణ, కుంకల మర్రు, తిమిడెదపాడు, ఆదిపూడి, దగ్గుబాడు, జరు బులవారిపాలెం గ్రామాల్లోని అనేక మంది రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శుక్రవారం కొన్ని ప్రాంతాల్లో ఎట్టకేలకు రోడ్లు, పొలాలకు బయటకు కనిపిస్తున్నాయి. తెగిన కొమ్మమూరు కాలువ, మొండి కాలువ ప్రాంతాల్లోని పొలాలు ఇం కా నీటిలోనే మగ్గుతున్నాయి.

నీట మునిగిన గృహాలను పరిశీలించిన ఎమ్మెల్సీ

చీరాల: స్థానిక సెయింట్ ఆన్స్ స్కూల్ సమీ పాన ఉన్న రోశయ్య కాలనీలో తుఫాను ప్రభావా నికి నివాస గృహాలు నీటమునిగినందున ఆ ప్రాం తంలోని ప్రజలను రాష్ట్ర వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పోతుల సునీత, పోతులు సురేష్, సీనియర్ నాయకులు మల్లెల బుల్లిబాబు, పట్టెం మనోహర్, గుంటూరు బాబు, ఎం శ్రీను, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చప్టాలను పరిశీలించిన గరటయ్య..

అద్దంకి రూరల్: మిచాంగ్ తుఫాన్ వల్ల మండలం లోని చినకొత్తపల్లి, కొటికలపూడి గ్రామాల వద్ద దెబ్బతిన్న చప్టాలను మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బీసీహెచ్ గరటయ్య శుక్ర వారం పరిశీలించారు. పంచాయతీ రాజ్ అధికారు లతో ఆయన మాట్లాడారు. ఒక్కో చప్టా పునర్ నిర్మాణానికి రూ. 10 లక్షల చొప్పున రెండు చప్టా లకు రూ.20 లక్షలు అంచనాలు తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు సంది రెడ్డి రమేష్, తదితరులు పాల్గొన్నారు.


కారంచేడు-కుంకలమర్రు రోడ్డులో బయటకు పిలకలు కనిపిస్తున్న వరి పైరు


మాట్లాడుతున్న ఆర్‌బీకే చైర్మన్ శ్రీనివాసరావు

బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం


ఎస్టీ కాలనీలో నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు అమ్మిరెడ్డి


కారంచేడులో పరిహారం అందిస్తున్న డీటీ, సిబ్బంది

యద్దనపూడి: మిచాంగ్ తుఫాన్ బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి అన్నారు. మండలంలోని జాగర్లమూడి గ్రామంలో తుఫాన్ వల్ల ఉపాధి కోల్పోయిన 14 ఎస్టీ కుటుంబాలకు శుక్రవారం నిత్యావసర సరుకులు అం దజేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించినట్లు వివరిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎమ్మెలమ్మ, పం చాయతీ కార్యదర్శి శరత్‌కుమార్, వీఆర్వో ఖాలేషా వలి, కో ఆప్షన్ మెంబర్ బాజీవలి పాల్గొన్నారు.

కారంచేడు: మిచాంగ్ తుఫాను ప్రభావంతో వచ్చిన వరదలకు ఆశ్రయం కోల్పోయిన అనేక మంది నిరాశ్రయులకు ప్రభుత్వం పరిహారాలు పం పిణీ చేస్తుందని డిప్యూటీ తహశీల్దారు సుశీలాదేవి అన్నారు. మండల కేంద్రం కారంచేడులో శుక్రవారం సాయంత్రం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిత్యావసరాలు, ఒక్కో కుటుంబానికి రూ.2500 చొప్పున ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశామన్నారు. మండల కేంద్రమైన కారంచేడులో 80 కుటుంబా లను పునరావాసాలకు పంపించామన్నారు. కార్య క్రమంలో వీఆర్ఓ విమోచన, ప్రకాశ్‌బాబు, గ్రామ స్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా త్రిపురసుందరీ దేవి ప్రతిష్ట


ప్రత్యేక పూజల్లో పాల్గొన్న రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: మండలంలోని మణికేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించిన త్రిపురసుందరీ దేవి ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా చండీ హోమం, నవగ్రహహోమాలు నిర్వహించారు. ఈ హోమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఈదా శ్రీనివాసరెడ్డి దం పతులు పాల్గొన్నారు. రాష్ట్రశాప్‌నెట్ చైర్మన్, నియో జకవర్గ వైఎస్సార్ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు వైవీభద్రారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పలు వురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తిచేయాలి


బల్లికురవలో మాట్లాడుతున్న ఎంఈవో 1

బల్లికురవ: ప్రభుత్వం మనబడి-నాడునేడుతో పాఠ శాలల రూపురేఖలే మార్చిందని.. రెండో ఫేజ్‌లో అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయించాలని ఎంఈవో-1 వస్తం నాయక్ కోరారు. స్థానిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండలంలోని 58 పాఠశా లల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహిం చారు. తుఫాన్ భారీ వర్షాలతో రద్దుచేసిన ఎస్ఏ-1 పరీక్షలను సోమ, మంగళవారాల్లో నిర్వహించా లన్నారు. ఎప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం సిల బస్ పూర్తిచేస్తూ విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తీర్చిదిద్దాలన్నారు.

దివ్యాంగులను కాపాడుకోవాలి

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని మేదరమె ట్ల గ్రామంలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో పున్నయ్య హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులైన పిల్లలు అం దరూ బడుల్లో ఉండాలని భవిత కేంద్రాల్లోని పరిక రాలను సదుపాయాలను వినియోగించుకోవాల న్నారు. దివ్యాంగులైన పిల్లలకు అవసరమైన ఉపక రణాలను అందజేస్తారని వీటిని ప్రతి ఒక్కరూ సది న్వినియోగపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బీ. అంజయ్య, వాణీశ్రీ, సుబ్రహ్మణ్యం, ఇందిరాప్రియదర్శిని, కొండయ్య, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

యద్దనపూడి: విభిన్న ప్రతిభావంతుల్లో ప్రతి భను ప్రోత్సహించి వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యద్దనపూడి ఉన్నత పాఠశాల ఉపా ధ్యాయుడు ఎమ్. దేవేంద్ర అన్నారు. శుక్రవారం యద్దనపూడిలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహిం చారు. హెచ్ఎం శివపార్వతి, రావి శ్రీనివాసరావు, తేళ్ల సుబ్బారావు, భవితకేంద్రం శిక్షకులు రజనీ, సురేఖ, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు


గవినివారిపాలెంలో సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

చీరాల టౌన్: గ్రామాల అభివృ ద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయని హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండ లంలోని గవినివారిపాలెం గ్రామ పంచాయతీలోని రెండు సచివాలయాల్లో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు, విద్యార్థులకు అవగాహన సద స్సులు నిర్వహించారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాలతో పాటుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృ ద్ధికి ప్రత్యేక పథకాలు రూపొందించి సమర్థవంతంగా పనిచేస్తున్నామన్నారు. సద స్సులకు పంచాయతీరాజ్, రెవెన్యూ, ఐసీడీఎస్, విద్యాశాఖ, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల అధికారులు కార్యదర్శులు ఇమ్రాన్ పాల్గొన్నారు.

బల్లికురవ: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా భారత్ కో ఆర్డినేటర్ పోలవరపు అనుప్రసాద్ మల్లాయపాలెం, వేమవరం , గ్రామాల్లో సంకల్పయాత్రలు నిర్వహించారు. స్వచ్ఛభారత్, ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్‌లు, ఆరోగ్య రక్షణకోసం రూ.5 లక్షల వరకు ఆయుష్మాన్‌భవ కార్డులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య రెండు గ్రామాల్లో వైద్యా రోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య, ఈవోర్డీ సుమతి వైద్యాధికారి రమీజ్ అహమ్మద్, సర్పంచ్ జే. రాఘవ రావు, ఎంపీటీసీ జీ. అలివేలమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకు క్రీడా సామగ్రి సిద్ధం


సామగ్రిని సరిచూసుకుంటున్న ఎంపీడీవో

చీరాల టౌన్: 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలకు సంబంధించి మండలానికి కేటాయించిన క్రీడా సామగ్రి శుక్రవారం చీరాల మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా సం బరాలను సమర్థవంతంగా నిర్వహించి విజయవం తం చేసేందుకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని ఎంపీడీవో కె.నేతాజీ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయానికి చేరిన క్రీడా సామగ్రిని సచివాల యాల వారీగా పంపిణీ చేసేందుకు కార్యాలయం అధికారులు చర్యలు చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడీవో నేతాజీ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాల్లో మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని 15 ఏళ్లు పైబడిన బాలబాలికలు అం దరూ ప్రతి ఒక్కరిని విధిగా పాల్గొనేలా చర్యలు చేపట్టాలన్నారు.